Reg. No. M. 2580.

శ్రీయుత

సంవత్సర చందా రు ४ లు.

7-11-31 (30వ సంచిక)



నెల్లూరు జిల్లా జమీందారీ రైతు సంఘ పక్షమున ప్రకటింపబడు వారపత్రిక.

సంపుటము ౧. | శనివారము ౧౪—౧౧—౧౯౩౧ | నెల్లూరు | సంచిక ౩౧.

రైతు సంఘముల మహోపయోగము

అమెరికా-జపాను మొదలగు దేశములలోని రైతుల సంఘీభావము

మాగంటి బాపినీడు, బి. ఏ., బి. ఎస్‌. సి., (కార్నెల్) ఎం. ఎస్. సి., (కాలిఫోర్నియా)

రయితు సంఘములు అమెరికాలో ప్రత్యక్షముగా పని చేయుచున్నవి. వాటిని చూచి స్వంత రయితులకు ఆహారలాభము కూర్చుచున్నవి. కాలిఫోర్నియా వారు 28000000 పెట్టెల నారింజపండ్లు ఎగుమతి జేసిరి.

అమెరికాయందున్న ప్పుడును, నా స్వదేశమునకు మరలివచ్చి దేశ పరిస్థితులు పరిశీలించిన పిమ్మటను పరిశ్రమగ నాలోచించినను, ఏదృష్టిని జూచినను రయితు అభివృద్ధికి రయితుసంఘము లత్యవసరమని నిశ్చయించుకొంటిని. నా మిత్రులు ఆచార్య రంగనాయకులు గుంటూరు జిల్లాలో కొంత పని చేసి యుండిరి.

1927-వ సం॥ నామిత్రులు జయపూర్ దివాన్ గానుండిన రామకృష్ణ చౌదరిగారు, ఏజన్సీలో ప్రత్తిపంటల యవకాశము చూచి పరిశీలింపబడిన దిల్యాటీ డైరెక్టర్ మన్రో, నేను జపానుదగ్గర కాఫీతోటలు పరిశీలించుటకై వెళ్లి భోజనములో కాలిఫోర్నియా ఫలములు, ద్రాక్ష నరాంజ మొదలగు అమెరికా ఫలములను ఉపయోగించితిమి. ఆ

యడవిలో నాదేశపు బండారమును తినుటకు దూరీ యాశ్చర్య మయినది. అప్పుడు అమెరికా రయితు, వరోపాగాళ్ల, ఎంత గడుసరులు. వారి కామధేనువును జూపించి భారతదేశమునకు "సుజలాం సుఫలాం సస్యశ్యామలాం" అను జాతీయగీతము గల మాతృదేశమునకు, పాలు, వెన్న, ఫలములు, జీవలు, దారలు ఎగుమతి చేయుచురా యనుకొంటిని. ప్రపంచమున ప్రత్యేకల కొనసాగ గనుదెలిపి యుండవలయును, వారి దేశములో కర్ర్యగాక మిగిలిన వస్తువులు నాదేశమునకు మంచి పెట్టరన్నను వారి ప్రత్యేకోద్యోగస్థులచే పరిశీలించుకొనుచు బహుదేశములకు పంపించెదరు. దేశ వారిసంఘ పక్షమునకే పంపుచుందురు. నిలువయుంచుటకు బరిశీలన్నను వెన్నను మనదేశము పోగుకొనరేదు, ఏదెన్మార్కు- ఇంగ్లాండు వెన్న టిన్నులలో పెట్టుకొనవలయును.

రయితు ఆర్థిక క్షీణత

దేశములో సన్నకారు రయితు లక్కడై పోవుచున్నారు. అప్పు లెవి బరువైగ [illegible] సంపాదించుకొనుచుండి, స్థిరాస్తి నకసరమైనయప్పు పుట్టనేయున్నది. [illegible] బ్యాంకులుగాని భూమి తనఖా బ్యాంకులుగాని [illegible] టుమని చెప్పుటకు వోలులేదు [illegible] గాసనపద్ధతులలో గాని, ప్రభుత్వములో గాని [illegible]

యంత్రోపకరణసహాయ్యము. రయితు శీఘ్రకాలములో గన్నేలవరకు ఋణవిముక్తి పొందగలుగునట్లు. ఇతర దేశములలో పోలె రయితు ఋణము లెట్టి సహాయమార్గములను సంపాదించ గలుగుచుండెనో తెలిసికొనుటకు ప్రయత్నాలను చేయు. తెలుగువారి మాటలు వినుట కోరికయున్నది. పండినపంటకు ధర్మమునకు చిక్కనరేటు, పొలములు కవిమావు ఉద్ది పోవు మిగిలినది. వ్యవసాయపు ఖర్చులకు సరిపడిన సంపత్తి. ఆదాయమునుమించి చేయునట్టి దాలులు. ఖ లెండను కస్తులో పెట్టుబడి తన రాబడిలో వృధా చేయు రద్దీలు కొంపతీయునట్లు పెట్టుచున్నవి సత్ఫలము తప్పదు. ఈ పెట్టుబడి మెంటు వచ్చినది. పన్నులు పాల్పించిన పరిమితితోపాటు ఇంజనీయరు లిస్టింగు తగ్గించిన, వారిని ముందుపాటు చేసికొనుటతో మంచిది,

జపాను రయితుల ఓపిక

ఇరిగేషను బిల్లు ఎందుకయున నేమి, ఇంజనీయరు దూకవారు కాలయాపనగాని ఒక కాలాకారులో అజ్ఞతను యొన్నికవారు కట్టినప్పుడు వారిలో నండు కర్, తీరువా, పనుపట్టలు వర్నించుటకు పనుకూలిన జిల్లా రయితుల సభలో లేకపోయినది. కొట్టులకు పెట్టుటయందుగల నామినేషనులు సంపాదించగల యోపిక, శ్రద్ధ, శక్తి, ఒక యిరిగేషను స్కీము ప్రారంభించుటలో గాని, లేక యొక రయితు సమస్య పరిష్కారములో గాని కాన రాదు. జపానులో పనిలేని దినములలో జల్లెడ రి ప్రజ కట్టు చేసి మనదేశమునకు దింపుచున్నారు. ఈ వ్యవసాయకాల ఆ జపాను పిల్లలతో మనము ఆడుకొనుచున్నాము. ఆధునిక పద్ధతులతో యాతని బండెంటి, మిక్కిలి చౌకగా అమెరికావారు మనదేశమునకు దిగుమతి చేయుచున్నారు. ప్రతిపంటలో లాభము లేదనుకొని పంట చాలించుచుంటిమి మనము; మన దేశమునకు విదేశముల నుండి ప్రతిసంవత్సరమునకు, బారగాయలు దాదాపు 12 కోట్ల విలువగలవి, దిగుమతియగుచున్నవని యందరికిని తెలియకపోవచ్చును.

సంఘము లేనందున రయితులకు కలుగు దుష్ఫలము

ఇది మనము పండించుకొనగలిగినదే! నీరెట్టు ఒంటెలు పెట్టుబడి పెట్టి పొగాకుపంటలో నెంత విశేష లాభమును గుంటూరు జిల్లాలో పొందు వుండిరో యెల్లరికి తెలిసిన విషయమే. రయితులు పండించిన పొగాకుకు ధర యిచ్చినది లిచ్చము; పండించినరయితులకంటె పెట్టుబడి పెట్టిన వర్తకు లెన్ని రెట్లు లాభమును పొందుచున్నారో విచారించుటకు రయితుసంఘ బలము లేదు. ఇటలీ నుండి చౌకగా నిమ్మకాయ లమెరికాకు వచ్చుచున్నప్పుడు నిమ్మకాయ తోటలవారు మన [illegible] ఫలమని పరిశీలించుని ప్రార్థనలో మొదుగక ప్రభుత్వముతో; పోరాడి ఒదేశపు నిమ్మకాయలపై పన్ను వేయించి తమకు పోటీ లేకుండ జేసికొనగలిగిరి. ఇట్టి కాపరులవంటి తోటలవారు ప్రభుత్వసహాయముచే దినదినాభివృద్ధి చెందుచు పాగిరి. రయితులు, వివిధదేశములందుండు ఫల, పుష్ప, పశుజాతులను తమ దేశమునకు రప్పించి పరిశీలించి రకములను వృద్ధి చేసికొనుచున్నారు. అన్ని విధములయందును, పంటల లెక్క, వర్తక రహస్యములు సంపాదించుచున్నారు. యూనివర్సిటీ విశ్వవిద్యాలయ సంఘ యాజమాన్యములో 'ప్రాక్కా' అను వారి ఆశోధనలలో ధాన్యములను గూర్చిన పరిశోధనకై మూడు లక్షల విరాళము నివ్వనట్లుండెను.

మన దేశము విదేశవ్యవసాయ కోత్పత్తులలో మునిగిపోవుచున్నది.

మన దేశమునందునన్ను యున్నను అందులకే మనకు రయితుల కష్టాల క్రింద వేయు దుంగలు (క్లిపర్లు) ఆఫ్రికానుండి వచ్చుచున్నవి, కాలిఫోర్నియాలో సౌకర్యము వారిచే నిమ్మకాయలు లేవు. ఇప్పుడు సంవత్సరమునకు 18 కోట్ల విలువగల కాయలు కాచుచున్నవి. అటువైగా, ఇటు కొలాంబోలో బియ్యు, ఏ రోడలో జాడిన కాలిఫోర్నియా నారింజ నిమ్మకాయలే.

అనుదినము మనపిల్లలకిచ్చు అత్తిపండ్లరసము కాలిఫోర్నియా నుండి వచ్చునదియే. ఎన్నిమనములో జూచినను విదేశపు పాలడబ్బాలే. ఆ రయితులట్లేమి మన మిట్లేమి! విదేశ పభుత్వమునకే మనము కానిపని పెరితమని గుండెకొనుచుండ విదేశరయితులకు పాలు, వెన్న, ఫలములలో గూడ అనుకొనని పండ బాధలు ముసుగుచుంటిమి. పాలడబ్బాలు దొరకకున్న పసిపిల్లలు విలవిల మాడుదురు గదా!

వ్యవసాయ విచారణసంఘము తన ధర్మము నెరవేర్చలేదు.

రయితులముక్తిమార్గములం గనుగొనుటకు వచ్చిన వ్యవసాయ కమీషను ఎటి కష్టనివారణకొరకు వచ్చెనో వానిని విచారించలేదు, అట్లు సూచించలేదని రైతులు తమ యాగ్రహమును జూపలేకపోయిరి. సంఘశక్తి లేనిచో యాగ్రహమెట్లు చూపగలరు? వ్యవసాయపు డిపార్టుమెంటులో దేశ పంటలు, దేశకామనలు తెలియని విదేశీయోద్యోగులు; దేశవారి పశువులు లేక విద్యార్థులకు బోధించుటలు బోధించు వ్యవసాయకళాశాలలు మనరయితులకేల? సరి!

ఆదేశపు రయితుల సఫలతీవరహస్యమునకు కారణమేమి? మనరయితుల యీస్థితికి కారణమేమి ముఖ్యమాత్ర మొకటియే; సంఘము, సంఘబలము సహాకారము. అజ్ఞానము, అసహాకారము, అసహాయత్వము మనవి. అమెరిక, జర్మని, డెన్మార్కు, విస్తారంబు దేశములయందు రయితుసంఘము లెట్లు రయితుల యాభివృద్ధికి తోడ్పడెనో, రైతుసోదరులు పాఠదానభక్తములతోవిని శాతిరాజ్యనము సహకరము చూయునదో, యాకరము మయుటతో తెలియగలరు.

రైతుసంఘబలము

1921 వ సంవత్సరమున అమెరికా సంయుక్తరాష్ట్రముల పార్లమెంటుకు కాంగ్రెసు, రయితుల కర్ర వరమయిన రెండు శాసనములు ఒనగ్రహిత్య వర్తకుల కు బాధకరములగు బిల్లులు చర్చించబడుటకు తీర్మానించబడెను. 24 గంటలలోగా 48 రాష్ట్రముల రయితుసంఘములనుండి రయితునాయకులు అత్యవసర కార్యక్రమములకు తమకోపమును వెల్లడించు తంతులు, టెలిఫోను లెంతయో, ఫోనులు అమెరికా ముఖ్యపట్టణమగు వాషింగ్టన్ పట్టణమునకు శాసనసభ్యులకు బంపిరి. వెంటనే రైతుల నొత్తిడిచే రయితుప్రతినిధుల ప్రాబల్యమెక్కువాయెను. శాసననిర్మాతలు భయపడిరి. రైతుల యైక్యమునకు శాసకులు గాక సంఘము బలముకల సమాఖిం తుటకై మాటవినక తప్పదాయెను. కావున అమెరికా సంయుక్తరాష్ట్రములందంతయు కేంద్రరయితు సహకారసంఘము తన ప్రతినిధుల ద్వారా వైరపు చట్టములను ప్రవేశపెట్టెను. వారికి గతి లేనపుడు ముఖ్యపట్టణమగు వాషింగ్టనులో రైతు పార్లమెంటు [illegible] దంచు రైతుచట్టములు ప్రవేశపెట్టించి కావలసి భోగట్టాయంతయు నిచ్చుటకు, ఉపాయముగా పరిస్థితుల బరిశీలించుచు కావలసిన జాకోబిన్ పేరుటకు నియమింపబడిన రైతుప్రతినిధి వెంటనే తన కేంద్ర సంఘాధ్యక్షునకు సంఘశాఖలద్వారా వివిధరాష్ట్ర రయితునాయకులను తంతినంపి ఆట్టి యాందోళనకొన్ని గంటలకాలములోనే కలిగింపగలిగెను. రయితులందరు నేకత్రముగ రైతుసంఘమునకు తోడ్పడుదురు. దేశములో పలువురు, ప్రఖ్యాతివంతులగల ఒక పెద్ద సంఘము ఈ సమష్టిరయితు సంఘమే 50 సంవత్సరముల అనుభవమే కాక, కాలపరిణామముచే నీసంఘమెంత పరిపక్వసిద్ధికివచ్చెనో. దీనియాధ్యక్షునకు సంవత్సరమునకు 45,000 రూపాయలు, కార్యదర్శికి రు. 66,000 లు జీతములు. మొత్తముమీద సంవత్సరమునకు రు 14,76,000 లు ఖర్చుపెట్టుచున్నదన్న, నెంత పెద్దసంఘమో తెలియగలదు. రైతులు వారితో నే ప్రభుత్వములో ను పలుకుబడి సంపాదించి రయితులకు సౌకర్యములు కలుగజేయును.

“శాస్త్ర డకోటా” యను రాష్ట్రము గలదు. అందునాటికి 80 మంది రయితుల తమ పొలములలో కాపురముందురు. నూటికి 10 మంది పల్లెలయందును, 10 మంది పట్టణములలోనుందురు. పెద్దపట్టణమునకు జనసంఖ్య 28 వేలు మాత్రమే. రయితులు వారు, పెట్టుబడిదారుల వ్యాపారమును నడిపెదరు. ప్రభుత్వము, వారి చేతిలో నుండెను. రయితుల వ్యాపారముచేతకాని లాభముపొందుట వారికిన్ని వారికి

నమ్మిరి. రత్నాలను [illegible] పెట్టుబడిదార్లు, ఫ్యాక్టరీలవారును ధనవంతులైరి, రయితులు దినదినము బీదలగుచు భూములన్నియు, సహితముగా సంపాదించిన ధనము వ్యాపారులకు రయితుల [illegible] [illegible] [illegible] యున్నవిరి. వారికి విముక్తిమార్గము కానరాక పోయెను. వారు తమ యజ్ఞ్యాయముల గమనించి కాలక్రమములో మేల్కొనగా, తోటి సభ్యులు "రయితులారా! మీరు మీ పనులను చేయుడు. కావలసిన సామానులను మేము తెచ్చెదము" అని నిర్భయముగా చెప్పిరి. అప్పుడు రయితులు వ్యాపార సంఘములను సహకార సంఘములను స్థాపించి [illegible] పెట్టి [illegible] [illegible] వారిని రద్దుచేయ జూచెను.

రయితులు స్వంత ప్రతినిధుల శాసన సభల కంపుట.

1916 సంవత్సరమునందు విశేషము గాద్పులచే గోధుమలు అరిపోయెను. వర్షములు, మంచు ష్యలు తినుటకు దగనివియు, పశువుల మేత కుపనికిరా గనివియును చెప్పి హాల్గరు తనకొచ్చిన తక్కువ ధరలకు కొనిరి. దీనివలన ఆ రయితులకు కొన్నికోట్ల రూపాయలు నష్టము వచ్చెను. ఈ గోధుమలతో (బొంబాయి రాష్ట్ర)ములో పిండి తయారు చేసి రొట్టెలకు ప్రసిద్ధమయిన పిండియని పెంపుదలతో చెప్పి యమ్మి విశేషలాభములను పొంది. రయితు ఆగ్రహము మించిపోయినది. వెంటనే మోసమును గ్రహించి అన్యాయమును నివారణ చేసికొనుటకు అన్ని పార్లమెంటుల ఎన్నికలలో రయితు ప్రతినిధులను పెట్టి సంపూర్ణ జయము గాంచిరి. [illegible] సభ, కార్యనిర్వాహక సభ, గవర్నరు పదవి తమ చేతులలోనికి తెచ్చుకొనిరి. ఎంతకాలము నుండి యో కావలయునని కోరుచున్న రయితు చట్టములను నిర్మించి, తమ కోర్కెలు కాపాడుకొన గలిగిరి. ప్రభుత్వ ఇన్సూరెన్సు కంపెనీలు, ఫ్యాక్టరీలు భూమితనఖా బ్యాంకులు, గృహనిర్మాణ సంఘములు మొదలగునవి [illegible] ఎన్నికలలో చేసిన వాగ్దానము లన్నిటిని నెరవేర్చిరి. అప్పటి నుండియు రయితు తన కష్టమునకు తగినఫలము ననుభవించుచు శాంత జీవనము గడుపుచుండెను. రయితు సంఘలాభముల కీ నిదర్శన మొకటి చాలదా?

"మిస్సిసిపీ" రాష్ట్ర సంఘము ఒక్క [illegible] చే తమ సంఘమునకు 27 వేల రూపాయల ఆదాయమును గలిగెను.

గొప్పలోటు అధికారుల సంఘము.

అమెరికాలో పూర్వము ఆక్రోటు కాయలు లేవు. స్పెయిన్, ఇటలీ, గ్రీసు మున్నగు చోట్లనుండి వచ్చుచుండెడివి. ఇప్పు డమెరికాకు కావలసిన వన్నియు నచ్చటనే కాయును. ఒకటే యొక రముల తోటలు, 88 కోట్ల పెట్టుబడి. [illegible] [illegible] కాయలు, రయితులు దక్షిణ కాలిఫోర్నియాలో కొన్ని తోటాకాలలో గలవు. కొంతమంది రయితులు కలిసి స్థాపించిన ఆక్రోటు కాయల సహకారసంఘము స్థాపించెను. సంఘసభ్యులకు ఆక్రోటు కాయల కొనుగోలు, అమ్మకముల విషయము సంఘమే తమ ఫ్యాక్టరీలో శుభ్రపరచి సిద్ధము చేయును. ఇట్టివి 41 స్థానిక సంఘములు గలవు. ఇవి అన్నియు గలిసి కాలిఫోర్నియా ఆక్రోటు కాయలతోటల అధికారుల సంఘమైనది. ఈ కేంద్రసహకార సంఘము చేయ గలిగిన దేమన, ఒకే రకము సరుకు తయారు చేయుట, ఎగుమతికి సిద్ధము చేయుట, సంవత్సర మంతయు సమముగా సప్లయి చేయుట, తోటలను బాగుగ పెంచుటకును రయితులకు చెప్పుట. విదేశములో ఉండు వివిధ రకముల తెప్పించి పెంచుట, ఈ సంఘసహకార సంకేతము లెట్టిపు లాభము రయితులకు వచ్చుచున్నది. కాయలు ప్రసిద్ధము గాను యంత్రములు ప్రత్యేకముగ తయారుచేయబడెను. సంఘ సభ్యుల [illegible] [illegible] [illegible]. పత్యే [illegible] [illegible] [illegible] [illegible] యంత్రములు తయారుచేసిరి. ఇట్టి యంత్రములే సంఘము నకు కలుగు గాని [illegible] [illegible] ప్రకట నలు [illegible] [illegible] ఖర్చుపెట్టు ప్రయత్నించెను. ఆక్రోటుకాయలను [illegible] పెట్టు డాలరు (అనగా మూడు పెంట్లు) 66 పెంట్లు తోటల యజమానికి పోవును. 38 పెంట్లు వర్తకునకు పోవును. 7 పెంట్లు [illegible] [illegible], [illegible] [illegible] పోవును. 8 ప్రకటనకు పోవును. 3 బ్యాంకులకు పోవును.

ఫలవృక్షాధికారుల సంఘము

ప్రపంచము లోనెల్ల పేరుపొందిన అదర్శమైన రయితుల సహకారసంఘము కాలిఫోర్నియా ఫలవృక్షాధికారుల సంఘము. ఒక కేంద్రసంఘమునకు 203 స్థానిక సంఘములు గలవు. పదివేల మంది రయితులు సభ్యులు గాగలరు. సంఘమువారు పండించి, విమ్మకాయలు, కూలీలతో దూరము. ఫ్యాక్టరీలకు తెచ్చుచుండినవో [illegible] రకములవారి కోసి కాగితములు చుట్టి ప్యాకింగు చేసెదరు. ప్యాకింగుకు కావలయు పెట్టెల కొరకై సంఘమునకు అడవులు పెంచుచున్నారు. బాగుగ కాయని గింజ లు లేని కాయల లేని నారింజ, నిమ్మ, ద్రాక్షాయలలో గింజలుండవు—అట్లు సంఘసభ్యులకు పంచిపెట్టెదరు. చెట్లనుపట్టు చీడ, రోగనివారణకు సంఘపరిశోధకులను పంపెదరు. ఎప్పటి కప్పుడు నూతన సిద్ధాంతములు రైతులలో వ్యాపింప జేసెదరు. సభ్యులకు కావలసిన వస్తువులు ఎరు వులు, కోయుకత్తెరలు, యంత్రములు [illegible] కొని సభ్యులకు విక్రయించెదరు, 80 సం॥ క్రిందట సంవత్సరమున ఏ కొద్దికోట్లో ధనవంతులు ఈ ఫలముల తినుచుండెడివారు. ఇప్పుడన్నకొ తినని వారుండరు. దొరకనిస్థలముండదు, 1900 సంగన 2000,000 పెట్టెలు కాలిఫోర్నియానుండి ఎగుమతి చేయబడెను. కాని ఎగ్గుక్కడ కొనువారు తక్కువయిరి. ఒకప్పుడు ఆకాయలు కంటె రయితు నకు ఖర్చుమించెను. సంఘసహకారముచే ఖర్చులు తగ్గినవి కాయలు చెడిపోకుండ మార్గములు కనిపెట్ట రకములకు ఒక ప్రసిద్ధమైన పేరుతో ప్రకటనలు అభి వృద్ధిచేసి 1904 సంవత్సరములో 10,00,00 పెట్టెలు అమ్మ గలిగెను. దీనివల్ల వేలకొలది ఎకరములు పెరిగెను. అప్పుడు ప్రకటనకార్యనిర్వాహకులు, అమెరికా ప్రజ లంత పోయినట్లు దేనిని [illegible] ప్రతిరోజు అవసర భోజనవస్తువులయి 1928 సంగన నుండి 48,000,000 పెట్టెలు సంవత్సరమునకు కాలిఫోర్నియా నుండి ఎగుమతియగుచున్నవి. సొంతాలకు [illegible] [illegible] నిమ్మరసము మంచిదని ప్రచారముచేయుచున్నారు. ఈ సంఘము మూండేళ్ళు పండ్లకు ప్రత్యేక పేరు పెట్టుగలవు. దీనివలన రయితులు పొందు లాభమనంతము. ఇతోటలు అంతటి రయితుల గృహములు చూచిన, కమలపండ్లు గాకుండును. రయితు సంఘము లేకపోతే పంటలతో కాపాడుకొన్న రెండితాను. మనదేశములో కమలాఫలములు ఒక చోట కొనవలెను, మరొకచోట అమ్మను. అదేరకం ఫలములు, నారింజకాయలే. చినుకులలోనుండిల్ల ఖర్చు ఎక్కువైనది, లాభముతగ్గినది. దీని ఫలితము క్రమముగా చెడుపంట పోవుచున్నది. రయితులు సంఘబలమున్న, విదేశమంతగా వైపన్ను [illegible] [illegible] [illegible] తొలగగలము. కాలిఫోర్నియా ఫలవృక్షాధికారుల సంఘచరిత్రము చదవవలసినది. లాస్ ఆంజలీసు గొప్ప కేంద్రసంఘపు కచేరీ స్థల కార్యాలయము చూచిన అందరి పని రాజు భాగ్యము కలిగినట్లుండె, అంధ్రదేశము ఎన్నటికి సంఘస్థాపకుడై తానును సోదరరైతులతో రా మూడువేళ్ళ యేమో అనిపించుచుండెను.

ఇట్లే పాడిపశువుల సంఘములు, కూర గాయలవారిసంఘములును గలవు. ఏపంట కాపంట పండించువారు సహకారసంఘములను స్థాపించి పను వాటకు మారలు పంటవిక్రయమునందు గల వివిధ విషయములు సంఘముద్వారా జరుపుకొనుచున్నారు. వేలకొలది ఖర్చుగల యంత్రోపకరణము సంఘముల ద్వారా కొని, అవసరమునుబట్టి వాడుకొను చున్నారు.

డెన్మార్కులో రైతుసంఘములు.

రైతులిద్దా నీవు రయితుసంఘ అభివృద్ధికి పేరు పడిపోయిన చిన్న డెన్మార్కు ఎట్లభివృద్ధి చెందె నో వింటివా? 1864 సంవత్సరము యుద్ధమునందు మందిరాష్ట్రములు కోల్పోయినది కాక [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గను [illegible], [illegible] [illegible] [illegible] [illegible] భూమి యున్నది. [illegible] [illegible]. [illegible] నూతనశక్తి, వృద్ధిచెంది సహకార సిద్ధాంతములతో రయితుసంఘములు స్థాపించి వ్యవసాయము [illegible] రక్షణ అనుసరించి సిద్ధాంతములమీద నడిచి దేశము యొక్క భాగ్యము వృద్ధిచేసి యున్నారు.

నెల్లూరు జిల్లాబోర్డు స్థానములు అధికార దుర్వినియోగము.

రిజర్వుడు స్థానములు 11 లో 6 జమీందారీలలోనా?

నెల్లూరు తాలూకాకు జరిగిన అన్యాయము

కాకతాళీయముగా ఏర్పడిపోవు స్థానిక సంస్థల స్థాన విభజనముతో అధికారమునందున్న వారికి అనుకూలముగా కలిగి వ్యక్తపరుచుగా జరిగిందనుట తప్పదు. అధికారములో నున్న వారు ఇట్లు కొంత అధికార దుర్వినియోగము చేసి తమ పలుకుబడికి తమ బలముల పెంపొందించుటకు ప్రయత్నించుట చాల కాలనుండి యున్నది. ఇందు ముఖ్యముగ జిల్లాబోర్డు స్థాన విభజనము అట్టి ప్రయత్నము, తత్కారణ సహితముగ అక్రమముగ నున్నది.

నెల్లూరు తాలూకాకు జరిగిన ఘోర అన్యాయము.

జిల్లాబోర్డు బలమును బట్టి విభజించుట ఆశ్చర్యకరముగనే గాక, చాల మోసకరముగ కూడ నున్నది. కాని ఏటికి వివిధ తాలూకాలకు పంచి పెట్టబడుట లోనే అన్యాయము జరిగినది. ఇది అసమానముగను, అసమంజసముగను నున్నది. ఏవిధముగ జూచినను కొన్నిటికి రావలసిన వాటికంటె ఎక్కువ, కొన్నిటి వాక్కువ భిన్నముగా తక్కువ స్థానము లొసంగబడి యున్నవి. వెంకటగిరి జమీందారు పొందుపరిచిన అభిమానమునకు పాత్రీకరింపబడినది. సర్వవిషయములలో అగ్రగాంభీర్యము రావలసిన నెల్లూరు తాలూకా ఉపేక్షింపబడినది. దీనికి ఎందుగాని కావలి అభిమాన పాత్రములచే బాధింపబడినది. కందుకూరు 6 స్థానములలో జమీందారీముల కొందరున్నారు.

కావలి కందుకూర్లపై అభిమానము.

జనాభా విస్తీర్ణము, పన్ను మొదలగు సర్వ అంశములలో హెచ్చగు నెల్లూరుకు 6 సామాన్య స్థానములు రావలసియుండ నాలుగే ఒసంగబడినవి, సమానముగా యోగ్యతలేని కావలికి 4 స్థానములిచ్చి కందుకూరుకు 6 ఒసంగబడి యున్నవి. ఇది పలుకుబడి ఫలితమైనను, దుర్వినియోగము కాదన వీలులేదు. ప్రభుత్వ ప్రకటనానుగుణ్యముగ జనాభాను గుర్తించినచో నెల్లూరుకు 6 స్థానము లివ్వవలెను, విస్తీర్ణము, ల్యాండు సెస్సుల లెక్కలను తీసికొన్న నెల్లూరు వాదమును బలపరచుచున్నవి. ఇంకే కాకుండా ఈ లెక్కల ప్రకారము న్యాయము సమ్మతమగునట్టు కావలికి 3 సామాన్య స్థానములు మాత్రమే రావలసి యున్నది. ఇచ్చినది ఒసంగబడిన ఎక్కువ స్థానము ఇతరులకొరకు గొట్టిముక్కల నెల్లూరుకు చాల లోపము చేయుట అయినది.

జమీందారునిపై అభిమానము రాపూరుకు అన్యాయము.

పొదిలి, రాపూరు, వెంకటగిరి తాలూకాల యొక్క జనాభా, విస్తీర్ణము, పన్నుల మొదలగు వాటిని పరిశీలించిన పొదిలికి 3.1 స్థానములు, రాపూరుకు 2.8; వెంకటగిరికి 2 సామాన్య స్థానములు రావలసి యున్నవి. ఇట్లుండ — తక్కువ అర్హతగల వెంకటగిరి, పొదిలి బోర్డులకు రిజర్వుడు స్థానము కొక్కటి కూడా మంజూరు చేసి ఎక్కువ అర్హత గలిగిన రాపూరుకు 2 సామాన్య స్థానముల మాత్రము ఒసంగి యున్నారు. ఇదెట్లు నీతి బద్ధము శాస్త్ర సమ్మతము కాగలదు?

11 రిజర్వుడు స్థానములలో 6 జమీందారీ భాగమునకు!

ఇక రిజర్వుడు స్థానములు 11 ని పంచి పెట్టుటలో గూడ యిట్టి పక్షపాతము, నీతిబాహ్యత అసమగ్ర ప్రత్యక్షమగుచున్నది. 4 ఆది ఆంధ్రుల, 5 [illegible] 38 స్థానిమన్ స్థానములకు గా ఒక్కొక్కదానికైనను అనుకూలమైన, అభివృద్ధి చెందిన యుక్త తాలూకాలు కావలి, కోవూరు, నెల్లూరు, గూడూరు, సూళ్లూరుపేటలలో ఒక్కటి దానికైనను దానము చేయలేదు. ఈ స్థానములు అన్నియు జిల్లా యొక్క ఉత్తర దక్షిణ ప్రాంతములను విసిరి వేయబడినవి. ఇదంతయే అన్యాయమని అర్థమగును. 4 రిజర్వుడు మున్న వెంకటగిరి యున్న అమిత్ర తాలూకాలో యదార్థముగ ప్రతినిధులు లేకుండ [illegible]. ఇక ఈ ఆరు స్థానములను వెంకటగిరి జమీందారుని జమీను భాగములలో [illegible] కాకుండా ఇట్టి న్యాయమైన అభిప్రాయము బోర్డు అధ్యక్షులు వెంకటగిరి జమీందారు [illegible] నకు దారుణమైన అధికార దుర్వినియోగము.

ఎలెక్షను ఆఫీసరుకు సూచన.

ఇంతవరకున్న న్యాయ విరుద్ధములను [illegible] ప్రొసీడింగ్సు అధికారులకు పోలేదు. కావున క్రింద సవరించిన లెక్కల ప్రకారము న్యాయముగ స్థానముల నిర్ణయించవలెనని ఆఫీసరుగారిని ప్రార్థించుచున్నాము. ఇక వలనే ఏడు నెల్లూరు 6 సామాన్య స్థానములు కావలికి 3 ని ఒసంగవలయును. రాపూరుకు పంచములకు ఒక ప్రత్యేక స్థానము ను ఒసంగవలయును, ఈ స్థానమును పొదిలి నుండి గాని, వెంకటగిరి నుండి గాని లాగివేసిన న్యాయ విరుద్ధము కాజాలదు.

ఒక మాదలీయుడు

---

(1) జనాభా విస్తీర్ణము సెస్సుల ప్రకారము స్థానములు.

తాలూకా.	విస్తీర్ణము. చ. మై.	జనాభా.	ల్యాండు సెస్సు రు.	ఇచ్చిన సీట్లు.	రావలసిన సీట్లు.	ఎంతమందికి ఒకసీటు.	జిల్లాలో సీటుకు అవరేజి జనాభా
నెల్లూరు	508	173779	57573	4	5	43880	38794
కందుకూరు	787	164665	43957	5	5	32988	
కావలి	548	101667	28720	4	3	25417	

(2) వీటివలన తేలిన ఒకస్థానపు అవరేజి లెక్కలు.

ఒకస్థానమున అవరేజిన 194 చ. మైళ్ళు 38794 జనాభా 9814 రు పన్ను వచ్చుచున్నది.

దీనిప్రకారము క్రింది తాలూకాలకు సీట్లు ఇట్లుండవలయును.

(3) ఆవరేజి లెక్కలప్రకారం రావలసిన సీట్లు.

తాలూకా.	విస్తీర్ణం ప్రకారం రావలసిన సీట్లు.	జనాభాప్రకారం.	పన్నుప్రకారం.	మొత్తమునకు రావలసిన అవరేజి సీట్లు
నెల్లూరు	2.5 స్థానములు	5.3 స్థానములు	6 3=13.9/3=	4.63 సీట్లు
కావలి	2.8	3,	3 =8.8/3 =	2.93 "
కందుకూరు	4	4.8	4.6=13.4/3=	4.47 "

ఇట్లు కావలికి రావలసిన 3 ను నాలుగు, నెల్లూరుకు రావలసిన 5 నాలుగు చేయబడినవి.

(3) ఆ తాలూకాలకు జరిగిన అన్యాయము.

	విస్తీర్ణం.	జనాభా.	శిస్తు రు.	[illegible] ఇచ్చినవి.	[illegible] ఇచ్చినది.	[illegible] 3_వ ఐటం ప్రకారం.
[illegible]	554	73761	24918	2	1	3,1 స్థానములు
రాపూరు	594	61591	16657	1	లేదు	2.3 ,,
వెంకటగిరి	427	69629	19163	3	1	2 ,,

ఇట్లు అన్నింటిలోను ఎక్కువైన రాపూరునకు [illegible] లేకుండ చేసిరి. అన్యాయము నకు అధికారులు [illegible] !

(10_వ పేజి తరువాయి)

(3) ఆంధ్రదేశ జమీందారీ రయితుల స్థితినిగూర్చి విచారించుటకు యేర్పడిన విశ్వనాథదాసు సంఘమువారు యీ జిల్లాకు విచ్చేయుచున్నారు. గాన జమీందారీ రయితులు తమ యిబ్బందులను గూర్చి వారికి నివేదించుటకు సిద్ధముగా నుండవలెనని యీ సభవారు హెచ్చరించుచున్నారు. యిందును గురించి ఆయా తాలూకాలలో ప్రచారము చేయుటకు యీ క్రింది వారిని కోరడమైనది.

1 వెంకటగిరి తాలూకా:—1 సామవేదం సత్యనారాయణ మూర్తిగారు, 2 బంగా నరసింహేశ్వరరావుగారు, 3 కంభంపాటి నాగయ్యగారు.

2 కొవ్వూరు తాలూకా:—1 కలిదిండి గంగరాజుగారు, 2 అలపాటి వెంకటసుబ్బయ్య చౌదరిగారు, 3 [illegible] వీరభద్రరావుగారు.

3 కొవ్వూరు తాలూకా:—1 [illegible] కోటుంటశాస్త్రిగారు, 2 అడ్డాల అరవాల రాజుగారు, 3 గెడా రఘునాయకులుగారు, 4 M వెంకన్నగారు.

4 తణుకుతాలూకా:—1 తంగిరాల రామసోమయాజులుగారు, 2 బూసిగపల్లి వీరన్నగారు, 3 దుడుగంటి జగ్గన్న శాస్త్రిగారు.

5 భీమవరంతాలూకా:—1 దండు లూరినారాయణరాజుగారు.

6 చింతలపూడితాలూకా:—1 యిరి దల సీతారామయ్యగారు, 2 నెక్కలపు వీరయ్యగారు.

7 [illegible]పురంతాలూకా:—1 పొన్నపల్లి వీరరాఘవ సోమయాజులుగారు:—2 వెంట్రబ్రహ్మయ్య శాస్త్రిగారు.

(4) యీ సంఘమునకు సామవేదం సత్యనారాయణమూర్తిగారిని ప్రస్తుత నియంతగానుండుటకు కోరడమైనది.

సామవేదం సత్యనారాయణమూర్తి.

(6 వ పేజి తరువాయి)

ఆంధ్రపత్రిక (12 తేది)

వెంకటగిరి జమీందారి రయితులు, అనేకుల యిబ్బందులకు [illegible] పడుచున్నారు. [illegible] తెలుసుకొని వానిని నివారింప యత్నించిన ప్రయత్నము విఫలమగుటచే సత్యాగ్రహము నారంభింపవలెనని యను, [illegible] తెలియుచున్నది. పరిస్థితులు [illegible] రూపము దాల్చుట శోచనీయము. [illegible] ఫిబ్రవరి నెలలో గాక యిప్పుడే వసూలు చేయుచుండుట, దీని తగ్గింప నంగీకరింపకుండుటయు, పుల్లరి [illegible] గాక [illegible] వసూలు చేయుటయు రయితుల పశువులను నిరోధించు నిమిత్తము [illegible] రయితులే భరింపవలెననుటయు, భావ్యము గావని, రయితులు మొరపెట్టుచున్నారు. జమీను రయితులసంఘము వారివిషయమై విన్నపములు గావించిరి. ఈ విషయమున సమాధానము [illegible], రయితులసంఘమును జమీందారులు గుర్తింపవలెనని వచ్చు నపుడు [illegible] సమాధానమీయకుండుట, దూరదృష్టికి మాత్రము [illegible]. రయితుల సంఘములను గుర్తించి, వాని విన్నపములను సఫలపరచుటయే, సంస్థానమునకు క్షేమమగును. అన్ని తావులను రయితుల సంఘములను గుర్తించుచుండ, వెంకటగిరి సంస్థానమువారు భిన్నమార్గము త్రొక్కుటకెట్టి కారణము కనుపింపదు. [illegible] గావించుటవలన, రయితుల అసంతృప్తి బలమై సమాధానకాలము దొలగుట దప్పనేరదనుట [illegible]. ప్రెసిడెన్సీలో [illegible] [illegible] గావించుట, అనర్థహేతువు. [illegible] రయితులసంఘము వారివిన్నపములనున్నింటి, వారితో సమాధానపడి యీకొంత [illegible], సంస్థానధర్మమగును. [illegible] గావించి, వెంకటగిరి సంస్థానము వారు సత్యాగ్రహముతో [illegible] నివారించి, రయితుల కృతజ్ఞతకు పాత్రులగుదురని నమ్ముచున్నాము. రయితు క్షేమము పైననే, జమీందారుల క్షేమము ఆధారపడియుండును. రయితులు అసంతుష్టులగుట, జమీందారు లకు [illegible] హానికరము. సంయుక్త రాష్ట్ర పరిస్థితులీ రాష్ట్రమునందు జనింపకుండ, వెంకటగిరి సంస్థానమువారు నివారించెదరుగాక యని కోరెదము.

మోపూరు పుణ్యక్షేత్రము.

రైతుల సత్యాగ్రహ సన్నాహము

ఈ మోపూరు జమీందారి రయితులకు నున్నంతు పుణ్యక్షేత్రమై వెలియుగలదు. తే 10 వ పాయింత్రముకు ఆద్యాత్య రంగనాయకుల రాయబారము విఫలమైనది. తక్కిన విషయములట్లుండ సంపుము [illegible] పోవుట గాదే వారి సంపు [illegible] బయల్పడినది. రంగనాయకులవారి రాకతోనే రయితులెల్లరు సమావేశమై సత్యాగ్రహము దక్క మరొండు శరణ్యము లేదని తీర్మానించిరి. సత్యాగ్రహమునకు సిద్ధపడవలసిన సంఘ్యలు, ధనమును, [illegible] గ్రామముల [illegible] పంపి పెట్టుకొనిరి. [illegible] రయితులు [illegible]. ప్రతి గ్రామము [illegible], [illegible] తే 16 వ తారీఖుల సత్యాగ్రహము ప్రారంభింప కోర్త మోపూరు క్షేత్రమునకు చేర్య తీర్మానించిరి. అప్రకారం గ్రామములలో అతి అలజడితో [illegible] చేయుచున్నారు. దిక్కులేని రయితులు దిక్కు లెన్ని సైనా అమ్ముకొనియైనా నిధికి ధనము నొసగుచున్నారు.

పోలీసువారు గూడా మోపూరు క్షేత్రమున నివాస మేసిరి. స్పెషలు డ్యూటీమీద రాబడిన సబ్ యిన్‌స్పెక్టరు గారును, [illegible] సబ్ యిన్‌స్పెక్టరు గారును 10 మంది పోలీసులును తే 10 వ నుండి మోపూరులో విడిదిచేసిరి. [illegible] [illegible] [illegible] యిచ్చి వేసిరి.

సత్యాగ్రహము జరుపబడెను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రైతుల పశువులు, [illegible], [illegible] [illegible] పోవుచుండిరి. [illegible] జమీందారు [illegible] అడ్డగించిరి. పోలీసువారు రయితుల [illegible] [illegible] పోవుటకు అడ్డము తొలగించిరి. [illegible] [illegible] గ్రామమంతయు శూన్యముగా [illegible] యున్నది.

[illegible] జిల్లాసంఘమువారు [illegible] [illegible] [illegible] తేది నుండి [illegible], [illegible], [illegible] తాలూకాలవారు [illegible] [illegible] సభలకి తీర్మానించుకొనుచున్నారు. [illegible] తాలూకావారు [illegible] సిద్ధపడుచున్నారు. [illegible] తాలూకాలనుండి [illegible] లభించగలదు. ప్రతిగ్రామమునుండి [illegible] [illegible] [illegible] [illegible] రయితులను [illegible] చేయుచున్నారు.

ఎస్టేటువారు ప్రతిగ్రామస్థులకు చెప్పుచుండు మన్నారట [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], రయితులు [illegible]. 18-11-1931 తేదీన వెంకటగిరిలో [illegible] జమీందారీ రయితు కార్యసంఘసభలో సత్యాగ్రహము జరుపు తేది నిర్ణయింపబడును. జిల్లాలోని ముఖ్య నాయకులంతా [illegible].

వెంకటగిరి 18-11-1931 } మాన్యం [illegible]

జమీందారీ రైతు

1931 నవంబరు నెల లే 14 ది.

శనివారము.

దీప్తతార అస్తమించినది!

దిద్దంకివంటి పంకితవంశజన్ముడు కీర్తికాయుడు కళాప్రపూర్ణుని అర్హాప్రభావేదము వేంకటాచలమయ్యగారు పరమపదించిరని తెలుపుటకు హృదయము ప్రవ్యాకులగుచున్నది. బహు భాషా కోవిదులు, విమర్శాగ్రేసర సాహిత్యభోములు, హాస్యనిధి వీరిని గోల్పోయి సింహపురి, ఆంధ్రలోకములు కళలు నశించి గ్రహణ గ్రస్తమైన చంద్రునిమాడ్కి పరితపించి పోవుచున్నవి. వీరి గడుసు విమర్శనల, చమత్కారముల, పాండితీ గరిమలను స్మరించుకొని ప్రకంపితులమై పోవుచున్నాము. వారి కంఠధ్వనిచే నెల్లూరు ఘూర్ణితమై పోవుచున్నది. న్యాయమును వాదించిన వకీలు, నీతి భూషణుడగు పౌరుని గోల్పోయి మాహృదయములు దుఃఖభార విషణ్ణములైపోయినవి, తేజోనిధీ, ఇవే నీమహోజ్వలాత్మకు చరమ ప్రణామములు. ఇంత తండ్రిని కలిగిన భాగ్యవంతులయ్యు, యీ తరుణమున శాంతి చేదలైన కుమారులకు, కుటుంబమునకు మా అనూనయములు !

— శాంతి —

భగ్న రాయబారము.

పుల్లరి విషయమై రయితు సంఘమునకు వెంకటగిరి జమీందారునికి జరుగుచుండిన రాజీ ప్రయత్నములు విఫలమైనందులకు చింతించుచున్నారు. సంఘమును గుర్తింపవలసివచ్చునని జమీందారు రాయబారమును భగ్నముచేయుట చాల సంకుచితము. తానునిషేధించిన కాంగ్రెసుతోడనే ప్రభుత్వము రాజీచేసికొనినది వీరు మరువరాదు. రేపైనను దీనిని వీరు తప్పించుకొనజాలరు. కావున సత్యాగ్రహ భేరి ప్రయోగకముందే ఇది జరిగిన ఇరుపక్షములకు శ్రేయము. రైతులు శాంతమును వహింపవలయును. రంగమున దిగిన తరువాత వెనుకకు మరలని విధమున కృతనిశ్చయులై యోచించుకొని దిగవలయును.

న్యాయైక దీక్షాపరులు, మండలాధిపతులు మానవేదకారాజావారు జోక్యముకలిగించుకొని నలిగిన రయితుల రక్షింపవలయును న్యాయమును పాలించుట ఎరుంగుదురుగావున వారిందు ఉపేక్షింపరని భావించుచున్నాము. వకకము చెదరకముందే నద్దిరుండల శాంతిని నిలుపుదురని వారిశక్తియందు మాకుగట్టినమ్మకము మధ్యవర్తిత్వమునకు సమ్మతించిన గూడూరు సబ్ కలెక్టరువారికి మా కృతజ్ఞతావందనములు. అంతసత్యాగ్రహ సంచలనమునందే మండలమును సంరక్షించి శాంతిని కాపాడిన పోలీసుసూపరింటెండెంటుగారికి గూడ ఇదిపంచినదికాదు మరియు ఇదివారిని ధర్మమైన కర్తవ్యము. జమీందారీరయితుకు తలిదండ్రులు ప్రభుత్వమే! వారి ప్రాణరక్షకులు పోలీసువారే! జమీందారుని నిరంకుశ క్రూరదృక్కుల తప్పించుకొనుటకు, రయితులు ఆశ్రయించదగినది జిల్లాకలెక్టరువారి పోలీసువారి ఆఫీసులే గదా! కావున జమీందారుల మాటలవిని రక్షకులే రయితుల భక్షకులు కాకుందురని ప్రార్థించుచున్నాము సత్యమునుకనిగొని రయితుల రక్షింతురుగా !

బిక్షలకంటే ప్రియమైన పసువులు అల్లాడుచుండ, ధనప్రాణమానముల పోనాడుటకు సంసిద్ధులైన జమీందారీ రయితులకు గోవును పూజించు మండలరైతులు సానుభూతిని జూపి ఆశీర్వదింప ప్రార్థించుచున్నాము.

రైతు సంఘమును వేంకటగిరిరాజు గుర్తించక పోవుట దూరదృష్టి కాదు!

హిందూ, స్వరాజ్య, ఆంధ్రపత్రికల సంపాదకీయములు.

ఆచార్య రంగనాయకులు గారితో సంధిచేసికొనిన నెల్లూరు జిల్లా జమీందారీరయితు సంఘమును గుర్తించినవారగుదురని వేంకటగిరి దివాను రాయబారముల భగ్నముచేయ యత్నించుచున్నారు అందునుగూర్చి మనరాజధాని ప్రధాన పత్రికా రాజములిట్లు వ్రాయుచున్నవి.—

హిందూపత్రిక (11 తే)

ఈవిషయమును గూర్చి మండలాధికారులు, మహారాజాగారు శీఘ్రముగ యాలోచనమునకు కడంగవలెను. రయితుకు జమీందారుకు సంధికుదురుట అంతకష్టముగాదు. అంతులో జమీందారీ రయితు సంఘముండుట చాలసహాయకారి. వారి గ్రామిక సమస్యల పరిష్కరించుటకు వాణిజ్యసంఘములపాటు పడినట్లే స్వవసాయక కష్టముల రయితు సంఘములు తీర్పవలెను. రయితు సంఘస్థాపనమునకు ఎస్టేటువ్యతిరేకమగుచో యీసంశయముల ఎంతత్వరలో విడనాడిన అంత మేలు.

స్వరాజ్య (13 తే)

మొదట అన్నివిషయములందును సామరస్యమునకువచ్చియు రయితుసంఘ ప్రతినిధులతో రాయబారముల సలుపజాలమను మిషచే మాత్రము ఇదిభగ్నముకాకూడదు. దివాను తనకు అధికారము లేదనుచున్నాడుకాని, దగ్గరనున్న మహారాజు అజ్ఞను పొందియుండవచ్చును కుమారరాజాగారు లండనులో నున్నందున తాత్కాలిక సంధికి ఇరుపక్షలవారును సమ్మతించవలయును దివానే యీతాత్కాలిక షరత్తులకు సమ్మతించరాదో మాకుబోధపడకున్నది. సంఘప్రతినిధులతో సంధి చేసికొనినంతమాత్రమున సంఘుఆదర్శములకు సమ్మతించినవారు కాజాలరు యిరుపక్షములు శాంతమును వహించవలయును రయితులు సత్యాగ్రహమునకు తొర్కానుట మేమభినందించజాలము.

పుల్లరి విషయమైన రాయ భారము విఫలమైనది.



రైతుసంఘమును జమీందారు గుర్తింపరట!

రాయభారి ఆచార్య రంగనాయకులుగారి ప్రకటనము.

సత్యాగ్రహమును తప్పించలేరా?

పూర్తిఆయిన రాయబారములు రయితు సంఘమును గుర్తించి, సంఘ ప్రతినిధులతో సంధిచేసుకొనిన సంస్థానపు ప్రతిష్ఠకగ్గునని కృపాధికుతి భగ్నము చేసి సంకుచిత దృష్టినిగాశిరి. ఉదారబుద్ధి జూపి సత్యాగ్రహమును జాని విసదు ఫలితముల తప్పించుటకు జమీందారులు చేయదగియు రాదు.

శ్రీ రంగనాయకులుగారి స్టేటుమెంటు

వెంకటగిరి రాజాగారి రైతు యూనియను ఆరంభమైన మొగ్గోరుసందను సభచేసి రాజీ ప్రయత్నముల చేయుట. కొంతవరకు చేర్పరచి దానిని చేసిన ప్రకట్లేస్వరని ఈ రాజీ ప్రయత్నములు విఫలము లైతో సత్యాగ్రహ ప్రక్రమవలంబించుటకు తీర్మానించిరి. ఇప్పుడు ప్రత్యేకముగా వచ్చిన వివాదమంత సంస్థానమువారి ఆచారము ప్రకారము జనవరి-ఫిబ్రవరి మాసములందు కంచె పుల్లరి రుసుములు చేయించుకొనవలెను మాను అక్టోబరు-నవంబరు మాసములందే రుసుముల్ని కోరుటవలన కగ్గినది. ఆర్థిక సుస్థితిలేన ఒంటిబాధను పడుచున్న రయితులకు పుల్లరి తగ్గించి సహాయము చేయుటకు మాను వెంటనే, రెండు మాసములకు ముందుగానే పుల్లరిని కట్టవలెనని తప్పుక్ష్తిపరచి తమ సిపాయిలను గ్రామములకు పంపి, కంచెలలోనికి రయితులయొక్క పశువులు, మేకలు, గొర్రెలను పోనీయకుండా చెదిరిన పశువులను బందెలకు తోలెదమని భయపెట్టుటవలన యిప్పటి యీ వివాదము కల్గినది.

ఏవిధముగా నైనను తీరవగు పరిమార్పు కలుగ నీయకుండనలెను. మా కురకతోడనే నేను, రయితుల ప్రతినిధులను, కలెక్టరు, సబుకలెక్టరులదగ్గు వెళ్లి వారిని తమ మధ్యస్థ కర్తవ్యము ద్వారా, రాజీపడర్చవలని కోరితిమి. తమ సంస్థాగ కర్తవ్యాలా మేము చేయుదేమని చెప్పిరి. కాని సబుకలెక్టరుగారు, వీరైనవో మధ్యస్థ కర్తవ్యము జరిపెదమనిరి. అంత వారు చిరకాలము నుండి మిత్రులైన శ్రీ దివాంజీగారిని, రయితు ప్రతినిధులతో, ఏడవ తేదిన కలుసుకొని, పదవ తేదీవరకు సంప్రతింపులు జరిపితిమి.

మా కోరికలు:

పుల్లరిని, సగానికి సగము, తాత్కాలికముగా ఈ సంవత్సరమునకు తగ్గించవలెనని ప్రార్థించితిమి ఇంతలకు క్రిందటి పదిసంవత్సరములందపారముగా, పుల్లరి పెంపులచేసిరి కాను, ఈ యేడవుల పైనటే పూర్తిగా యాధారపడిన రయితులు, అట్టి హెచ్చుదలకు వప్పుకొనవలసి వచ్చుచుండెననియు, ఇప్పుడు ధరలు అమితముగా పడిపోవుట వలన, అవసరముగా, తగ్గించు టగత్యమైన దనియు తెల్పితిమి.

పుల్లరిని ఇప్పుడే రయితులు చెల్లింపజాలరు గనుక, వాయిదాల నేర్పరచ కోరితిమి, ఆగ్రామ్యముగా కడూలు చేయుచున్న యిన్‌కంటాక్సును వసూలు చేయవలదంటిమి, రయితుల తప్పు కాదు కాన, పుల్లరి వసూలు చేయుటకుగాను పంపబడిన సిపాయిల బత్తెము మాఫదనుండి వసూలు చేయవలదంటిమి. రయితులే కంచెలకు హెచ్చుభాగము భద్రపరచుకొను చున్నారు. కనుక, కాపిలి ఖర్చులను వేరేవారివలె వసూలు చేయరాదంటిమి.

దివాంజీగారి తాత్కాలిక తీర్మానము.

పూర్వారాధనల పర్యవసానముగా, సిపాయిల బత్తెమును వసూలు చేయుమనియు, యిన్‌కంటాక్సు వసూలు పరచమనియు దివాంజీగారు తెల్పిరి. వాయిదాల విషయములో, రయితులచేత నేటి పుల్లరి ఆగ్రిమెంటులను వ్రాయించుటయు, డిశంబరు 14వ తేది సగముపుల్లరి, 1933 సం॥ జాను 12 తేదీయిగల సగము పుల్లరిని చెల్లించుటకు రయితులకే యివ్వవుటయు, దివాంజీగారు పుల్లరిని తగ్గించు విషయములో, శ్రీ కుమారరాజాగారు లండనునుండి వచ్చి నప్పుడు వారియొక్క జావదు తెలును ఒక రాన్ఫరన్సు నేర్పరచుమనియు, అందు నేను, తగ్గించవలసినదని ప్రయోజన్నం చెప్పుమనియు, అంతే శ్రీ కుమార రాజా గారు తమయొద్దను వచ్చినట్లు తీర్మానించుట కధికారము కల్గియుండునట్లు తగు తీర్మానము చేసుకొంటిమి. ఇట్టుల ఈ కాన్ఫరన్సు జరిపెదమని చెప్పుతూ జాబు లేఖ నిమ్మనట్లును తెల్పుకొంటిమి.

రాజీప్రయత్నము భగ్నమైనది.

తరువాత దివాంజీగారు, శ్రీ మహారాజా గారు, మహారాజా కుమారుడు, కటికరులతో సంప్రతించిరి. అంత తాము, కాన్ఫరెన్సు జరిపెదమని చెప్పుతూ లేఖ నివ్వజాలమనియు, అట్లిచ్చినచో, జమీందారీ రయితు సంఘమును తాము ఒప్పుకొన్నట్లగుననియు, ఆ సంఘమును తాము ఒప్పుకొనజాలమనియు, రయితులు ఎప్పుడైనా తమదగ్గర వచ్చి మనవి చేసికొన్న తమకు తోచిన న్యాయము చేసెదమనియు, ఒకయూనియన్ మించిన రయితు సమాజాము తమదగ్గర వచ్చిన, తాము వారికి సమాధానమియ్య నిచ్చగింపమనియు చెప్పిరి. కనుక, మేము కోరిన కోర్కెలను ప్రసాదింపక పోయినా, తామెంతవరకైతే రాజీకొంతకో అంతవరకైన, నమ్మకముగా యిచ్చెదమని లేఖనిచ్చుట కంగీకరింపనిచో, రయితులకు అగ్రిమెంటు వ్రాసియిమ్మని మేము సలహా చెప్పజాలమంటిమి. అంతే, ఇవి యింతే యేమనులకు? రయితులే మాదగ్గరకు రారాదా? మధ్య సంఘమేమిటి? మధ్యవర్తి లేకుండ తెల్పిన కుదివాదుగా కుమారరాజాగారితో 1932 జానులోపల రయితుల పుల్లరి తగ్గించుటకు శక్తి ప్రార్థన చేయ తెల్పుటకైనను ఒప్పుకొంటిమని లేఖ నియ్యనన్నను నిరాకరించిరి. అంతే, రాజీ కుదరదను యభిప్రాయముతో మేము వచ్చివేసితిమి.

సత్యాగ్రహమే శరణ్యము.

ఈ విషయములన్నిటిని ముందు రయితు పెద్దలకు, ఆయూనియనుతో తెల్పి, వారి తరుపు యభిప్రాయము తెలుపుమని కోరితి. వారు దివాంజీగారి తీర్పు నొప్పుకొన జాలమనిరి. అంత వివిధ గ్రామములనుండి వచ్చినరయితు నాయకులెల్లరికి విషయములన్నిటిని వివరించింది, వారిని తమ తీర్మానము తెలుపుమనిరి. అందరును, తమ సంఘమును విచ్చిన్నము చేయుటకు పూనుకొన్న ఏస్టేటువారి తీర్పు నొప్పుకొన జాలమనియు, ప్రతికిరిత, గ్రామ గ్రామములకు వెళ్ళి వేరుగా ప్రార్థనలు చేయజాలమనియు, ఇప్పటికే తమయందు దౌర్జన్యబద్ధానము మరచి దివాంజీగారి తీర్మానమునకు తలయొగ్గెదమనియు, ఇంకను యిప్పటి దివాంజీగారి అన్యాయములకు లోబడి చెప్పజాలమనిరి. మరియు చాయవలెనో విచారించి, సత్యాగ్రహమే శరణ్యమని తెల్పుకొని, సత్యాగ్రహ ప్రతిజ్ఞ పాటించుటకు తీర్మానించుకొనిరి.

నా మనవి.

త్వరపడిగాని, ఉత్సాహము, ఉద్రేకము పొందిగాని రయితులీ తీర్మానమును, కష్టభూయిష్ఠమగు, తీర్మానమునకు రాలేదు. తేదిన రయితులెల్లరు, రయితు సంఘము నెదిరించిన వారి, కాయ కష్టములలోను, పంచాయతీ యుక్తపూర్తిగా యున్నదను కల్పించినవారి, తమకోర్కెలను న్యాయమైనదిగను, కనుక శ్రీ కుమారరాజాగారి తీర్పునకై యెదురుచూచిరి. అప్పటికి, సత్యాగ్రహపోరాటమునకు రాక, తమ పంతము నెరవ వేరించి న్యాయమును కోరి తీర్పులకై యెదురుచూచుచు తెలుపుచున్నారు. కనుక, అందరికి ముఖ్యముగా, అను ప్రత్యేకముగా, రయితులకు సానుభూతిపరులు, అనుసారముగా సత్యాగ్రహ ప్రతిజ్ఞను, అభిమానంబుతో నొందుచున్నారని ధైర్యముగా ప్రార్థించు చున్నాను మనవి చేయుచున్నాను.

బొబ్బిలి జమీందారీలో వరదల నష్టము

జమీందారుని ఉపేక్ష.-రయితుల అసహాయస్థితి.

బొబ్బిలిజమీందారీలో హస్తకార్తె ప్రవేశం వరకు వర్షములు లేక జమీందారీ రయితులు తహ, తహ, లాడుచుండ హస్తకార్తెలో వర్షము కురుటచే భుక్తికి లేకపోయినను విత్తనములైనా యితర ప్రదేశముల నుండి తెచ్చుకొను యవసరము లేకుండా, చావగా మిగిలిన వరినారులో ముప్పాతిక పాళ్లు పూర్తులు జరిగినవి. అట్టుజరిగిన పది రోజులకే అనగా గత నెల తే 13 ది పగలు 12 గంటలకు వర్షము ప్రారంభించి సాయంత్రము 6 గంటలవరకు అఖండ ధారముగా షుమారు 15 మడికట్లకు పైగా కురియుటచే కొండ శిఖరములు కూడా చాలాచోట్ల నేలకూలినవి

చెరువులన్నీ తెగినవి.

నదులు తమగట్లు వెల్లివిరిసి గ్రామములపైన, కంటభూములపైన యుర్కినవి. ఈజమీందారీలోని అన్ని చెరువులుగట్లు తెగి రయితులకు విశేషనష్టము కలిగినది, చెర్వుగట్లు ఒక్కొక్కటి పది పదియేను చోట్లనుగూడా గండ్లుపడి వరిపొలముల పైపె తీవ్ర వరదలుపారి, మేటలు వేయుటచే రయితుల దురవస్థలు వర్ణనాతీతములైనవి.

జమీందారుని హృదయశూన్యమైన ఉపేక్ష.

రయితు తాను పెట్టిన వ్యవసాయపు మదుపులకు తెచ్చిన ఋణముల బాధలు ఒక వంక తనకుటుంబ పోషణములో తిరుగ ఋణదాతను ప్రార్థించు బాధ మరొక వంకను కలిగియుండియు, చెర్వులు గట్లు తెగి నీరుపోవుచుండ వరగట్లు కట్టి విత్తనములు పండించుకొనుటకై నాల్వ నీరును నిలుపుటకై నావరగట్లు కట్టించమని రయితులు జమీందారుగారి ఉద్యోగస్తుల దర్శనార్థమై వెళ్ళి వారిని ప్రార్థించగా వారుయిప్పట్లో ఎట్టిదైన సహాయము చేయలేమనియు, దీనంబకు లోనో, ఎప్పుడో మరామత్తులు చేయించెదమని జవాబు చెప్పిరట. పై కారణములనుబట్టి చూడ మా జమీందార్లకు రయితులవల్ల సిస్తులను వసూలు చేయుటయే వారి ధర్మముగాని రయితుకు వ్యవసాయమునకు ముఖ్యాధారమయిన నీటిని నష్టముచేయు విషయములో ఏమీ బాధ్యతే లేనట్టు కనబడుచున్నది. ఎట్టకేలకు కొన్ని గ్రామములలో ఉన్నరయితులు తమస్వశక్తివల్లను కొంత ధనవ్యయము చేతను కష్టపడి కొన్ని చెరువులకు వరగట్లను కట్టుకొని చెరువులలో కొంత నీటిని నిలుపుకొనిరి. రయితు పైశాఖలను తలచుకొని దిగులుపడుచుండుటయేగాక, పొలములలో పడిన మేటలనైనా తీయించుటకు జమీందారులు తమ విద్యుక్త ధర్మమును పాటించెదరో లేదో సిస్తులు కాపుమాపులు ముజరాలు చేయుదురో లేదో యను దిగులు నినుమడించుచున్నది. రయితులను పీడించుతినువారేగాని రయితు దురవస్థ చూచుదాత యొక్కడునూ లేడు.

(సశేషము).

రంగనాయకుల ఆర్థిక విచారణసంఘము.

విచారణ ప్రస్తుత మాగినది.

ఆచార్య రంగనాయకులుగారు వెంకటగిరి తాలూకా రయితుల కంచెల గొడవలలో తగులుకొనియుండుటచే విచారణ ప్రస్తుతమాపివేయబడినది.

కార్యదర్శి,
నెల్లూరు జి జ రై. సంఘము.

(8-వ పేజీలో కొరత)

లో మరల ధనవంతమైన దేశమై తనజాతిని నిలువబెట్టుకొని, దేశములన్నిటికి ఆదర్శ నిదర్శనమైనది.

1924 సం॥ ఎగుమతి 16½ కోట్లు (కోట్లలో 13 కోట్లు రయితు సంఘములద్వారా జరిగెను. ప్రతి రయితు సంఘములను, కలసిన తను బంగారములు, దుస్తులు, ఎరువులు, విత్తులు కొన సహకార సంఘముద్వారా కొనును. తను దెబ్బతిన వ్యవసాయ బ్యాంకులలోగాని, పరపతి సంఘములోగాని దాచుకొనును. వనవృద్ధికి, భూములకు స్వల్పవడ్డీకి రయితులు బ్యాంకులలో అప్పు తెచ్చుకొందురు. (సశేషము.)

"స్వతంత్ర" కు దృష్టి మాంద్యమా?

పెదఅర్థాలు చెప్పేటట్లు విషయాన్ని మార్చగలిగిన దక్షత

వెంకటగిరి [illegible] గుడ్డివాళ్లు ఏనుగును చూడబోయినారు; ఒకడు [illegible] ఏనుగు స్తంభం అన్నాడు, [illegible] ఏనుగు [illegible] అన్నాడు, ఇట్లా [illegible] అవయవాల్ని [illegible] ఇక్కడ మా [illegible] (మేము సాంప్రదాయానికి భిన్నంగా [illegible]) సంవత్సరం మేము వ్రాసిన వ్రాతలు [illegible] ఇక్కడో [illegible] ప్రధానమైన [illegible] పత్రికా [illegible] — ఇక [illegible] — సంస్థానాధి [illegible] గాంధిగారు [illegible] రాయిటరు [illegible] హంహ (దేశాభిమాన [illegible] వ్యాపారం చాలించే పత్రికారాజం) [illegible] అని అబద్ధం వా) [illegible] ప్రకటించారు [illegible] జమీందారులు [illegible] రంగయ్యగారి [illegible] వాక్యాన్ని [illegible] అన్నది. [illegible] రాజాయి? [illegible] 100000 రూపాయల జరిమానాను ప్రభుత్వము [illegible] కలెక్టర్ [illegible] జమీందారులు [illegible] ఇంతకూ దీంట్లో ఒక వైచిత్ర్యం వున్నది. సంస్థానాధిపులంటే [illegible] జమీందారులని [illegible] ఇంకా కొంతమంది అనుకోవడం పొరపాటు [illegible].

మేము స్వతంత్రతో వాదానికి దిగదలచుకోలేదు గాని, [illegible] మేము చెప్పిన [illegible] దుర్వ్యల [illegible] వస్తుంది. [illegible] (ఇంగ్లండులో [illegible] సైమనుకమీషను) [illegible] స్వతంత్రత మేము [illegible] తమ్ముళ్లా కాదు అన్నయ్యా [illegible].

నాగజెముడును నిర్మూలించే పురుగు అపాయకారిగాదు!

వీటిరసమును రంగుకొరకు మిఠాయిలలో కలుపుచున్నారు,

ఈ కీటకము ఏ ఇతరమొక్కలకుగా అంటుకొనదు

ఇప్పుడు దేశమందంతట వ్యాపించిన నాగజెముడు నాశనము చేయుచున్న "కొచినియల్" (Cochineal అను సూక్ష్మమైన తెల్లబూజుపురుగు అపాయకరముకాదు, ఇది ఏ ఇతర మొలకలకు గాని అంటుకొనదు, దోమలవలె ఎన్నటికిని ఎగురజాలదు కావున ఇదినాగజెముడు చంపుటకు ఆశించిన చీడేగాని, వివిధమైన అపాయములను కలుగ జేయజాలదు అని ఒకవ్యవసాయ శాఖోద్యోగి మా ప్రతినిధితో చెప్పి ఇంకను ఇట్లుదెలిపిరి:—

పంటకాయలకు అంటుకొనుట శుద్ధ అబద్ధము.

ఇవి పంటకాయలకు అంటుకొనునవనియు అవితిని కొందరు చనిపోయిరను అబద్ధములు వ్యాపించుటచే ప్రజలు అనవసర భయమును పొందియున్నారు. ఇవి పంటకాయలకు అంటుకొనవు, ఒకవేళ పురుగులనే తిన్న అపాయములేదు కావున జనులు భ్రమను పారద్రోలుకొనుటమేలు! ఇవిదోమలవలె ఎగిరి ముసురుగ ప్పునని కనిగిరిలో ఒక అపోహ! నిజముగా ఇవి ఎగురజాలవు చిన్నవి కొన్నిగజములు ప్రాకగలవు. పెద్ద అవని అలస్యముగా కొన్ని అడుగులకు పైనపోజాలవు. ఇక వీటిపైనవుండే తెల్లబూజు గాలికి కొట్టుకొనిమాత్రముపోవును అడవి నలకు 100 గుడ్లనుపెట్టును ఇవి గొట్టమువంటి నోళ్ళతో నాగజెముడును గుచ్చిరసమును త్రాగగా అది 18 నెలలో సమూలము గా ఎండిపోవును.

రంగుపదార్థముగా ఉపయోగింతురు.

వీటినెత్తురును దీని "కొచినియల్ ఎక్స్ట్రాక్టు" అని చాలాధరకు అమ్ముచున్నారు. స్పెయిను మొదలగు పెద్ద హోటల్సులో మిఠాయిలలో, ఐస్క్రీము లలో రంగువచ్చుటకుగా యీ నెత్తును ప్రయోగించుచున్నారు కావున ప్రజలు భయపడ నవసరములేదు ఈసందర్భమున నాగజెముడును గూర్చియిట్లనిరి:—

వెంకటగిరిలో పుల్లరి భారము.

వెంకటగిరి సంస్థానములోగల జామీను పైనపుల్లరి భారము మరెన్నటికిలేదు. పూర్వము కృష్ణాభాగదేశము అరిపల్లికముగా ఎన్నటికిని ఇప్పుడు రయితులకు గడవరాని కైలాసియైనది.

రంతుల్లాసాహెబు దివాగిరిలో మాధవాయపాళెమునకు 16 రు పుల్లరి అదినేడు రు 1000 అయినది,

---

మదరాసు రాజధానిలో

338000 చ. మైళ్లకు రు24000 లను మాత్రమే ప్రభుత్వము వసూలు చేయుచున్నది.

వెంకటగిరి ప్రభువులు

200 చ. మైళ్లకు రు 40000 పైన బలవంతముగా గుంజుచున్నారు,

కంచెలకగు కష్టములన్నిటిని రైతే భరించవలె

న్యాయదీక్షాపరులు జిల్లాధికారి దీనిని పరిశీలించుదురుగాక.

నాగజెముడు పుట్టుపూర్వోత్తరములు.

మొదట 250 సంవత్సరాలు అరుద్ర పురుగులను పెంచుటకుగాను మెక్సికోనుండి నాగజెముడు భారతదేశమునకు కొనిరాబడినది, అది అనుకొన్న పురుగు పరిశ్రమనశించినను, నాగజెముడుమాత్రము నాలుమూలల వ్యాపించిపోయినది, నెల్లూరు జిల్లాకు 70 సంవత్సరాలకు పెన్నవరదలు దీనిని గొనివచ్చినవట!

నిర్మూలన యత్నములు.

ఇక నిర్మూలన పరిశోధనల మొదట ఆస్ట్రేలియావారు ప్రారంభించిరి. "ఉల్లిపాషాణమును నీళ్లలో కలిపి దీనిపై పోసిన కొంత తీవరించినను అది చాలా ఖరీదు. కూలికి తీయించి వేయుట సరిమ అగును. ప్రకృతివైచిత్ర్యం చూడండి నాగజెముడు పుట్టిన మెక్సికోలోనే యీనిర్మూలన కీటకములు పుట్టినవి. అటనుండి దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాలకు గొనిపోబడినవి.

భారతదేశమునకు వచ్చుట.

ఆస్ట్రేలియానుండి 1926 లో సింహళమునకు దిగినది. 1928 తిరునల్వేలికి గొనిరాబడి మన దేశములో ప్రవేశించినవి. కాని బందరులో వ్యవసాయ శాఖవారికి తెలియకనే 15 సంవత్సరాలు ఎట్లో ప్రవేశించి ఆశ్చర్యమును కలుగజేసినవి. ఎట్లు ఎవరిచే బందరు కొనిరాబడినదో అది ఇంకను దుర్భేద్య సమస్యగానున్నది.

తూర్పు గోదావరిజిల్లా లంక రయితుల సభ, కోటపల్లి.

రామచంద్రపురం తాలూకా కోటపల్లి గ్రామములో తే 17—11—1931 ది. సంకేతం శ్రీ దుగ్గిరాల సూర్యప్రకాశరావు పంతులుగారి అధ్యక్షతన రయితులందరు సమావేశమగుచు విషయములను చర్చించి ప్రభుత్వము ద్వారానున్న జమీందారుల ద్వారానున్న, రయితులకు కావలసిన సహాయములను పొందుటకుగాను ఉద్దేశింపబడినది కాబట్టి లంక యీనాందారులు, జిరాయితీదార్లు జమీందారీ లంకరయితులు తప్పక సభకు దయచేయ ప్రార్థితులు. అని కార్యదర్శి శ్రీ కొప్పాకరావుగారు తెలియజేసి ప్రకటించుచున్నారు.

రైతునాయకుని పాశవిక హత్య.

సంయుక్త పరగణాల ప్రభుత్వము వారు యీక్రింది ప్రకటనగావించిరి,— ఈ నెల 2 తేదీని ఫతేపూరుజిల్లాలో ఒక జమీందారును రైతుల హత్యగావించిరి అతని అనుచరులకు తీవ్రగాయములయ్యెను రయితులవద్దనుండి పన్నులు రావలసిన శిస్తుమొత్తములనుగూర్చి కొంతకాలముగా తగాదావచ్చెను. అందువల్ల యీ హత్యజరిగెను. ఈ హత్య విషయమై దరియాప్తు జరుగుచున్నది. ఇంతవరకును ముగ్గురు అరెస్టు చేయబడిరి.

జమీందారుల దాసీవిధాన యనర్థములు.

వీటి నిర్మూలన యత్నముల జమీందారులు విరోధించుట.

బహుభార్యాత్వము, దేవదాసీ విధానము, మొదలు గాగల సాంఘిక చీడలచే నిర్మూలింప దీక్షబూనియుండు యీ రోజులలో గూడ, గొప్ప పదవులలో యున్నామని విర్రవీగుచు తాము గొప్ప గౌరవనీయులని ప్రగల్భములు బలుకుచు తుదకు దాసీల యిండ్లలో గులాములై తిరుగాడుచుండుట జూచి నవ్వవలెనో, యేడ్వవలెనో తెలియకున్నది. ఒక స్త్రీగాని, పురుషుడుగాని తానే కార్యమొనరించుచున్నను, దానిని సత్కార్యమని భావించియే చేయుచున్నాడు. అందలి యనర్థముల నెఱిగిన పిదపమాత్ర మట్టి కార్యముల నలుపుట మానుకొనవలయునుగదా?

[illegible]

పశుప్రవృత్తి, పంచమహాపాతకములకన్న కడుఘోరమని, ఉపన్యాసముల మూలమున, వ్యాసములద్వారా, నాటకముల రూపకముగ ఘోషింపబడుచున్నను, తనభార్య గతించినంత మాత్రమున తానెంతమంది భోగ్య స్త్రీలతోనైనను వ్యభిచరించిన ధర్మమేయగునని వాదించు పురుష సింహములు బయలుదేరుచున్నారు. భార్య సజీవియై యుండినపుడామె రూపవంతురాలు గాదను నెపము గానొక వీరికి చిక్కియుండె. జీవితము ధ్యాన్నమును జమీందారుల సేవకావృత్తియందే గడిపి, తనంతవారయిన ముగ్గురి బిడ్డలకు తండ్రియై, సంసారమువారలకు త్రోసివైచి స్వగృహమున కేగుటయే కష్టదాయకమని తీర్మానించుకొని నాలుగురాలే తనకు సర్వస్వమని యెంచి [illegible]న్న కఠినోక్తులనైన నోర్చుకొని దాని [illegible]ందు సకల విధములైన నీచ కార్యములకయినను వెనుదీయక, తుదకు గృహసంబంధమైన చాకిరి సైతము చేయుచు వెలుపలికివచ్చినపుడు తాము జమీందారులవద్ద గొప్ప హోదాలో యున్నామని తిరుగాడుచున్నారు కొందరు ధీరులు.

ఇదియిటులుండ కొందరు ఫైల్ మాన్లు మరియొక వింత వ్యాపారములో బయలుదేరు చున్నారు. వయస్సెంత మీరినను సరే, కొంతధనము గలిగిన వెలయాండ్రతో చిన్నగా స్నేహము జేసికొని వారి సర్వోత్కృష్టములకు తామాధారభూతులని నచ్చజెప్పుకొని, యేవిధముచేతనైన, ఆ ధనాపహరణకై తమపని పాట్లను వదలుకొని వారిండ్లకు, రోజుకు పదిసారులు తిరుగుచున్నారే గాని, కడపట, యిట్టి దురాలోచనలో యున్నారనియు, యితరులను మోసముచేయుట వీరికి చిన్నతో పెట్టిన విద్యయనియు, ఆ స్త్రీ తెలిసికొనినపుడు మాత్రము వీరివిద్య లచట నొంత మాత్రము సాగిరావని యీ పెద్ద మనుజు లెరుంగలేదు గదా?

బిడ్డల పెండ్లి! విటులాశ్రయించక పోవుట.

పరిస్థితు లీరీతిన పరిణమించుచుండ, పశుప్రవృత్తి కడుహేయమని ఆవృత్తిచే జీవించువారిని తృప్తిపరచుట ఒక కష్టము. సులభముగా ధనార్జన చేయగలమను నమ్మకము గలిగి యుండుటం జేసి యావృత్తిని విడనాడమని బోధించుట అత్యంత కష్టము. తుదకు వారి కుమార్తెలకైనను వివాహముల గావించమని వారికి నచ్చజెప్పుట మహాకష్టము. వీటివన్నిటిని సమర్థించుకొని తుదకు జమీందారుల దుర్భర నిర్బంధములకయినను వెనుదీయక తమ బాలికలకు వివాహముల గావించుటకు సంసిద్ధులై యున్నపుడు, తమ విటగాండ్ర సమ్మతిని, అనుమతిని బడయుట కష్టములో కష్టముగా యున్నది.

ఇట్టి కష్టపరంపరలు మన జమీందారీ దాసీలనే ముఖ్యముగా ఆవరించియుండుటకు తగినన్ని కారణము లుండకపోలేదు. స్వతంత్రవర్తనలు గలిగి అతి

పశ్చిమగోదావరి జమీందారి రైతు సంఘము.

తాడేపల్లి గూడెంలో సమావేశమగుట

తే 5—11—31 దీని తాడేపల్లి గూడెం గ్రామంలో పశ్చిమ గోదావరిజిల్లా జమీందారీ రయితు సంఘము వారు శ్రీ కలిదిండి గంగరాజుగారి యధ్యక్షత క్రిందను సమావేశమై యీదిగువ తీర్మానములు గావించిరి.

(1) ఈ క్రిందివారిని సంఘ సభ్యులుగా చేర్చుకొనుటకు తీర్మానించబడినది.

1 తాడిమేటి కుటుంబ శాస్త్రిగారు, 2 కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారు, 3 అలపాటి వెంకటసుబ్బయ్య చౌదరిగారు, 4 కంభంపాటి నాగయ్యగారు, 5 యిరదల సీతారామయ్యగారు, 6 జాగా నరసింహేశ్వరావుగారు,

(2) ఈ జిల్లాలో యస్టేటు లాండు చట్ట సవరణా వశ్యకతను గూర్చియు, జమీందారీ రయితు సమస్యను గూర్చియు ప్రబోధము చేయుటకున్నూ, ఆయా ప్రదేశములలో మహాసభ లేర్పాటు చేయుటకు జిల్లా రయితులను, అభిమానులను ఈ సభవారు కోరుచున్నారు.

(యీ పేజీ కొరత 8_వ పేజీలో చూడుడు)

భక్తితో మెలగు తమ భార్యలను విడనాడి, కల్యరూపులును, విరూపులును దాసీలే రంభలని భావించుచు తమ సంపాదనలో చాలభాగమును వారి కర్పించుచు వారిని ప్రోత్సహించువారు జమీందారీ స్థానముల యందు పెక్కుమంది గలరు. విద్యావంతులును, గౌరవనీయులనిపించు కొనువారే యీరీతి అజ్ఞానాంధకారములో మునిగియున్నంత వరకు సంఘోద్ధరణకు కదలని పాట్లను పడవలసియే యుందుము.

(ఒక సంఘ సభ్యుడు)

చేనిగుంటలో రైతు సంఘ స్థాపనము.

రయితుల మొరపత్రిన్ని హెచ్చుకరముల తీయుట.

అక్టోబరు నెల తే 27 ది్న నెల్లూరు జిల్లా పోలూరుతాలూకా చేనిగుంట గ్రామ జమీందారీ రైతు సంఘ స్థాపన మహాజనసభ జరిగినది. వేనాటి మునుస్వామిరెడ్డి మొదలగువారు 50 మంది రయితులు హాజరైరి.

నాటి సభకు శ్రీ గాకు సుందరరామిరెడ్డిగారిని అధ్యక్షునిగా యెన్నుకొని క్రింది తీర్మానము గావించిరి.

1. వెంకటగిరిలో సెప్టంబరు నెల తే 8 దీన జరిగిన ఆంధ్ర రాష్ట్రీయ జమీందారీ రయితు సభవారు తీర్మానించిన తీర్మానములను యీసభవారు పూర్తిగా సమ్మతించుచున్నారు.

2. సూళ్ళూరుపేటలో అక్టోబరు నెల తే 20 దిన జరిగిన పోలూరు తాలూకా జమీందారీ రయితు మహాసభవారు తీర్మానించిన తీర్మానములను యీసభవారు పూర్తిగా సమ్మతించుచున్నారు.

3. ఈ గ్రామం పట్టా బందిచేయుకాలములో పాముల కాల్వ నదికి ఆనకట్ట కట్టించి మాచెరువులకు ప్రవహింపచేయునట్లున్నూ, చెరువుల రిపేర్లు పూర్తిగా చేయించునట్లున్నూ, గతించిన మహారాజాగారు వాగ్దానము చేసి హెచ్చు రేట్లకు రయితులను వొప్పించి పట్టాలు యిచ్చిన్ని యిప్పటికిన్ని యీ వాగ్దత్తముల నెరవేర్పక హెచ్చు రేట్లను మాత్రము వసూలు చేయుచున్నారు. ఇప్పుడైనను ఆవాగ్దానము ప్రకారం నెరవేర్పనియెడల న్ని 1323 ఫసలీకి ముందుయుండు రేట్లతో పట్టాలు యివ్వమని యీసభవారు శ్రీ వెంకటగిరి జమీందారుగారిని ప్రార్థించుచున్నారు.

4. ఈ గ్రామ పొలములమీద ప్రవహించి వృథాగా సముద్రము పాలగుచున్న కలిపేటి కాల్వకు రయితులు అడ్డకట్ట కట్టుకొని పూర్వీకులు అప్పుడప్పుడు నీరు పారించుకుంటూ యుండినందున యిటీవల న్ని 1835, 36, 37 లో సదరు అడ్డకట్ట కట్టి పట్టా పొలములగుండా ఒక కాలువను త్రొవ్వుకొని నీరు పారించుకొనిన్ని కేసులు లేకుండా పండించుకొని యున్నారు. ఆవిషయములను గురించి జమీందారుగారికి అర్జీలద్వారా తెలుపుకొనిన్ని న్యాయముగా మనవిచేసుకొనిన్ని ఇంజనీరుగారు స్వయముగావచ్చి తనిఖీచేసి త్వరలో యెష్టిమేటుచేసి కలుజు కట్టించెదమనిన్ని కాలువకు సబ్ డివిజను పెట్టించి రయితులకు కాంపెన్సేషను యిప్పించెదమని చెప్పిన్ని అటుని యింతవరకు చేయక రయితులను కష్టనష్టముల పాలు చేయుటయేగాక రయితులకు పై పనులు చేస్తామని వాగ్దానము చేసి, హెచ్చు రేట్లతో విధించిన పన్నులను వసూలు చేయుట అన్యాయమనియు, అక్రమమనియు యీసభవారు తీవ్రముగా ఖండించుచూ, ఇంతటనైనను సదరు కాలువకు బోడకలుజు కట్టించి కాలువకు సబ్ డివిజను పెట్టించి శిస్తులను గుజరా యిప్పించవలసినదిగా యీ సభవారు శ్రీ జమీందారువారిని ప్రార్థించుచున్నారు.

5. పై తీర్మానము ప్రకారం కలిపేటి కాల్వకు బోడకలుజు కట్టించిన యెడల యీగ్రామములో షుమారు యు 400 లున్నూ గ్రద్దగుంట గ్రామములో యు 200 లున్నూ, వర్షములు తక్కువగా కురిసిన సంవత్సరములోగూడ సకాలములో పైర్లు పండుటయేగాక 2-వ కారు గూడ కొంతవరకు పండును కాబట్టి పైపనిని వెంటనే చేయించవలసినదిగా జమీందా గారిని ప్రార్థించుచున్నారు.

6. ఈ గ్రామ జమీందారీ రయితు సంఘమునకు యీక్రిందివారిని కమిటీ సభ్యులుగా యెన్నుకోబడుయున్నది:—

(1) కామిరెడ్డి వెంకటనారాయణ రెడ్డిగారు.
(2) లింగారెడ్డి నారాయణసామిరెడ్డి
(3) వేనాటి రంగపరెడ్డి
(4) పర్వతరెడ్డి అప్పారెడ్డి
(5) దేవారెడ్డి మునుసామిరెడ్డి
(6) వేనాటి మునుసామిరెడ్డి
(7) పర్వతరెడ్డి రామిరెడ్డి
(8) కామిరెడ్డి గోవిందసామిరెడ్డి
(9) వాగణం వెంకటసుబ్బారెడ్డి

వీర్లలో వేనాటి మునుస్వామిరెడ్డి ప్రెసిడెంటుగాను, కామిరెడ్డి గోవిందసామిరెడ్డి గారిని కార్యదర్శిగాను యెన్నుకొనడమైనది.

వేనాటి మునుస్వామిరెడ్డి,
అధ్యక్షుడు.

మదరాసు శాసనసభలో శిస్తువసూలును గూర్చి తీర్మానము.

మదరాసు శాసనసభ ప్రారంభమై చాల బిల్లులు ప్రవేశపెట్టబడినవి. తిరుపతి మహంతుల కోరలు తెరిచి దేవాలయములపై ఎక్కువ అధికారములను ప్రభుత్వమునకు కొసంగు ఒకబిల్లు ప్రవేశపెట్టబడి సెలెక్టు కమిటీకి పంపబడినది. హిందూ పన్నుల చట్టమునకు గొనితాలచిన సవరణబిల్లు సెలెక్టుకమిటీకి పంపబడినది. ఏలూరునందు కాంగ్రెసు వారలను అరెస్టుచేసిన డిప్యూటీ కలెక్టరు చర్య నిరసించుచు స్వామి వెంకటాచలం శెట్టిగారు అడ్జర్నమెంటు ప్రతిపాదించి కొంతచర్చ జరిగి, ప్రభుత్వమువారిచే ప్రత్యుత్తరమివ్వబడిన దాన్ని ఉపసంహరించుకొనిరి. శ్రీ ఎల్. సాని సత్యనారాయణ చౌదరిగారు శిస్తు వసూళ్లను ఆరుమాసములపాటు మొత్తములుగా వసూలు చేయకూడదని ప్రతిపాదింప, ప్రభుత్వ సభ్యులు అనేకాంశములను తెల్పుటచే సభ వారిచే ఆమోదింప బడినది. మరికొన్ని బిల్లులు సెలెక్టు కమిటీకి పంపబడినవి. సభ మరల జనవరి ఆఖరులో కూడును.

రౌండుటేబిల్ సభ్యులకు సార్వభౌముని విందు

రౌండుటేబిల్ సభ్యులందరికి జార్జి సార్వభౌముడు బకింగ్ హ్యాంప్యాలెసులో విందొసంగిరి. గాంధి మహాత్మునకు నవాబ్ కాపాడ సభ్యులతో కలిసి చక్రవర్తితో నవ్వుతూ కొన్ని నిమిషములు సంభాషించిరి. గాంధి కట్టుబట్టలు ప్రజలలో చాల కుతూహలము కలిగించినది.

నమ్మునమ్మకపో

రోమక సామ్రాజ్యమున 3 ఎకరముల పొలమును స్వయముగ దున్నుకొని జీవించుచుండిన చిన్ సినాటస్ అనువానిని గొనిపోయి రాజ్యమునకు డిక్టేటరు చేయబడినాడు కాని మరలా 16 దినములలో తన నాగలికే వచ్చినాడు.

• • •

ఐర్లండునందు ఓనీల్ అనువానిదగ్గర ఒక కుక్క వున్నది. ఆకలైనప్పుడు అది యీలవేయును.

• • •

ఆల్బనీయందు న్యాస్ అనువాడొకడు ఒక నాల్కాలు పీటను 4000000 కొయ్య తునకలతో చేసినాడు.

• • •

ఆపిల్ కంప్లు రోజాపుష్పముల జాతిలో చేరినవి

• • •

పచ్చిపాలనుండి వెన్న తీసివేసిన తర్వాత ఆపాలతో బత్తాసులు, దువ్వెనలు చేయబడుచున్నవి.

• • •

జాక్డి పెగ్ మ్యార్క్ అను 83 ఏండ్ల వృద్ధుడు 644 మైళ్ళను 81 దినములలో నడచినాడు.

• • •

చించినాటీ వాస్తవ్యుడు వ్యార్ వెర్టు దగ్గర ఒక మూడు కాళ్ళ ఆవున్నది. అదినడకలో కాళ్లనన్నిటిని ఉపయోగించుచున్నది.

• • •

ఆఫ్రికాయందలి వాంబూరిజాతి నాయకుడు కాటవాగ అనువాడు 643 పానుల బడువున్నాడు. ఇది ప్రపంచమున అరుదు.

* * *

డైరెక్టర్లు:

1. రాజానాయని వెంకటరంగరావు బహద్దరుగారు, మునగాల జమీందారు, నడిగూడెం.
2. దివాన్ బహద్దరు శ్రీ. సూర్యనారాయణ మూర్తిగారు, కాకినాడ.
3. టి వెంకటేశ్వర రావుగారు బార్-ఎట్-లా, బెజవాడ
4. శ్రీ రంగాచార్యులుగారు, యం. ఏ., బి, యల్., లెక్చరరు, మహారాజా కాలేజి, విజయనగరం.
5. రావుసాహెబు కొలంద రెడ్డి గారు. అడ్వొకేటు, బెజవాడ
6. ఎన్. వి. ఆర్. రెడ్డిగారు, ఎం. ఏ. కుమార రాజా, మునగాల.

అడ్వైసరి బోర్డు

శ్రీమతులు డాక్టరు ముత్తులక్ష్మి రెడ్డిగారు.
ఆచంట రుక్మిణమ్మగారు.
అంబు స్వామినాథనుగారు.

స్త్రీలకు ప్రత్యేక సౌకర్యములతో!

దీ డకన్ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్
(బెజవాడ హెడ్డాఫీసు).

స్త్రీలకు పురుషులకు ఒక్కటే రేటు!

ఉచిత భీమా
(నెలకు రూ 1-0-0 మాత్రమే)

ఉభయకుటుంబ లాభపద్ధతులతో
గర్భిణీ స్త్రీలకు అవసర సమయమున వడ్డీ లేక
ఋణమునిచ్చు సౌకర్యములు గలవు.
వ్యాధిగ్రస్తులైన స్త్రీపురుషులకును పై సౌకర్యము కలదు.
బీదలకు ముఖ్యముగా లాభకరమైనది.

ఇచ్చు మొత్తము రు 120-0-0 } పది సంవత్సరములకు { పుచ్చుకొను మొత్తము రు 250 మొదలు రు 500.

3 మాసములు కట్టినపిదప చనిపోయినను పై విధముగా పంచబడును.

మేనేజింగు డైరెక్టరు
యస్. గోవర్థనరావు. బి. ఎ.

స్త్రీ ఆర్గనైజర్లు.
శ్రీ. కనకమ్మ,
మ. కమలమ్మ.

ఎడిటరు, ప్రకాశకుడు:— నెల్లూరు వెంకట్రామానాయుడు, వెంకటేశ్వర విలాస ముద్రాక్షరశాలలో ముద్రితము, కాపువీధి, నెల్లూరు.